నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగుళాంబ గద్వాల

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023

JOGULAMBA GADWAL

పేజీలు : 12
PAGES


# కాత్యాయనీదేవి అవతారంలో జోగుళాంబ

8

- కనుల పండువగా ఆదిదంపతుల కల్యాణం
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన కర్నూల్ కలెక్టర్ సృజన దంపతులు
- అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకుడు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రితిరాజ్

# బెల్ట్ షాప్స్‌పై ప్రత్యేక నిఘా

- సరిహద్దుల్లో ఐదు చెక్‌పోస్టులు ఏర్పాటు
- ఇప్పటివరకు 39 కేసులు నమోదు
- రూ.57లక్షలకు పైగా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాం : ఎస్పీ రితిరాజ్

8



ఉత్తనూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానళ్లు

- సర్కారు బడుల్లో సౌర కాంతులు
- జోగుళాంబ గద్వాల జిల్లాలో 77 పాఠశాలల ఎంపిక
- ఒక్కో స్కూల్‌లో 2 కిలోవాట్ల విద్యుదుత్పత్తి
- 12 స్కూళ్లల్లో ఇన్‌స్టాలేషన్ పూర్తి
- 'మన ఊరు-మన బడి'లో భాగంగా పనులు

# కాంతి సౌరభం



రాజోళి మండలంలోని ప్రైమరీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సోలార్ పలకలు

సర్కారు బడుల్లో సౌర కాంతులు ప్రసరిస్తున్నాయి. మన ఊరు-మన బడిలో భాగంగా స్కూళ్లను ప్రభుత్వం ఆధునీకరిస్తున్నది. రాష్ట్ర ఇంధనవనరుల అభివృద్ధి సంస్థ (రెడ్కో), విద్యాశాఖ సంయుక్తంగా సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేస్తున్నది. తొలి విడుతలో భాగంగా రాష్ట్రంలోని 1,521 స్కూళ్లలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తుండగా.. జోగుళాంబ గద్వాల జిల్లాలో 77 పాఠశాలలు ఎంపికయ్యాయి. 2 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లేట్లను బిగించారు. కాగా ఒక్కో కిలోవాట్ విద్యుదుత్పత్తికి రూ.50 వేల ఖర్చు కానున్నది. జిల్లాలోని 12 పాఠశాలల్లో సోలార్ పరికరాల బిగింపు, ఇన్‌స్టాలేషన్ పూర్తయింది. మిగిలిన స్కూళ్లల్లోనూ పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. సోలార్ పలకలను బిగించి డిజిటల్ బోధనకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. తర్వాత విద్యుత్ మీటర్లను తొలగించి, నెట్ మీటరింగ్ విధానం అమలు చేసి అవసరమైన విద్యుత్‌ను వినియోగించుకోనున్నారు. మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసేలా సన్నాహాలు కొనసాగుతున్నాయి.

వివరాలు IVలో..

- అయిజ, అక్టోబర్ 20

- తండాలను జీపీలుగా మార్చింది కేసీఆరే..
- మహిళలకు సర్కారు ప్రాధాన్యం
- కాంగ్రెసోళ్లు 3గంటల కరెంటిస్తరు..
- బీజేపోళ్లు మోటర్లకు మీటర్లు బిగిస్తరు..
- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# కార్యకర్తలే కొండంత బలం

వివరాలు 8లో..



క్యాంప్ కార్యాలయంలో పిల్లిగుండ్ల కాలనీకి చెందిన మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

కార్యకర్తలే తనకు కొండంత బలమని, వారి కోసం ఎంతవరకైనా పోరాడుతానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ధరూర్‌కు చెందిన బీజేపీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రామన్నతోపాటు 30మంది, గద్వాల మండలం లత్తిపురం, వెంకంపేట గ్రామాలకు చెందిన 160మంది, మల్దకల్ మండలం మేకలసోంపల్లి, సద్దలోనిపల్లి గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు 300 మంది, కేటీదొడ్డి మండలం కుచినెర్ల, తూర్పుతండాకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు, గద్వాల జిల్లా 7వవార్డు పిల్లిగుండ్లకాలనీకి చెందిన మహిళలతో పాటు 130మంది గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే, ఆయన సతీమణి జ్యోతి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

- గద్వాల, అక్టోబర్ 20

తెలంగాణ సంస్కృతిని తెలిపే పండుగే బతుకమ్మ అని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఎన్నికల స్వీప్, జిల్లా అధికారులు, మహిళల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ పూజలు చేశారు. అనంతరం అధికారులు రేవతి, ముసాయిదా బేగం, కళాశాల విద్యార్థినులతో కలిసి ఆడిపాడారు. వచ్చే నెల 30న జరిగే ఓటింగ్‌లో మహిళా ఓటర్లు అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

- గద్వాల, అక్టోబర్ 20



బతుకమ్మలను తలపై పెట్టుకొని కలెక్టరేట్‌కు వస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి, సీనియర్ సివిల్ జడ్జి కవిత, జూనియర్ సివిల్ జడ్జి పూజిత